Kurnool
5792

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

నెం. ఇ1/684(4)/2013-ఆర్.ఎం./కర్నూలు రీజినల్ మేనేజరు వారి కార్యాలయము,

కర్నూలు, తేది: 29.06.2016.

## ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. నందు నెలవారీ ఏకమొత్తం ప్రతిఫలము పై ఒప్పంద పద్ధతిలో డ్రైవరు మరియు కండక్టరు ఉద్యోగ నియమాకమునకు యస్.సి. మరియు యస్.టి. అభ్యర్థుల నుండి మాత్రమే దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. ఉద్యోగముల ఖాళిల సంఖ్య : **డ్రైవర్లు = యస్.సి. – 19, యస్.టి. – 31.**
**కండక్టర్లు = యస్.సి. – 2.**

2. అర్హతలు మరియు ఇతర అర్హత ప్రమాణాలు : డ్రైవర్ ఉద్యోగమునకు అభ్యర్థులు ఈ దిగువ తెలిపిన వాటిని తప్పనిసరిగా కలిగివుండాలి.

ఎ). డ్రైవింగ్ లైసెన్సు : హెచ్.జి.వి. మరియు హెచ్.యం.ఎ. లేదా హెవీ ట్రాన్స్ పోర్ట్ వెహికల్ లైసెన్సు కలిగి దరఖాస్తు చివరి తేది నాటికి 18 నెలలు పూర్తి చేసి రెన్యువల్ లోవుండాలి

బి). కంప్యుటర్ ద్వారా జారి చేస్తున్న కార్డు సైజు డ్రైవింగ్ లైసెన్సు నందు హెవీ లైసెన్సు జారీచేసిన వివరములు ఉండుట లేదు కనుక డ్రైవింగ్ లైసెన్సు నందు హెవీ లైసెన్సు ఎప్పుడు జారీచేసినది, రెన్యువల్ తేది, తదితర వివరములు పూర్తిగా వుండువిధంగా సంబంధిత ఆర్.టి.ఓ. నుండి సర్టిఫికెట్ ను పొంది దాని యొక్క జిరాక్స్ ప్రతిని దరఖాస్తుతోపాటు జతపరచవలెను.

సి). చదువు : ప్రాంతీయ బాష తెలుగు లేదా ఉర్దు చదువుట లేదా వ్రాయుట తెలిసి వుండాలి.

డి). ఎత్తు : 160 సెం.మీ. కన్నా తక్కువ ఉండరాదు.

ఇ). వయస్సు : తేది 01.07.2016 నాటికి 22 సంవత్సరముల పైన మరియు 40 సంవత్సరముల లోపు వుండాలి.

యఫ్). రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మెరిట్ పైన స్థానికేతరులకు 20 శాతము మరియు స్థానిక అభ్యర్థులు 80 శాతము (20 : 80) ప్రకారము ఖాళీలు భర్తీ చేయబడును.

3. కండక్టరు ఉద్యోగమునకు అభ్యర్థులు దిగువ తెలిపిన వాటిని తప్పనిసరిగా కలిగి వుండాలి.

ఎ). విద్యార్హత : యస్.యస్.సి. లేక తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై వుండాలి. మరియు తెలుగు ఒక

సబ్జెక్టుగా కలిగి వుండాలి.

బి). ఎత్తు : 153 సెం.మీ. కన్నా తక్కువ ఉండరాదు. (తరువాయి పేజి నెం. 2 నందు.)

పేజి నెం. 2

సి). వయస్సు : **తేది. 01.07.2016** నాటికి 21 సంవత్సరముల పైన మరియు 35 సంవత్సరముల వరకు 5 సంవత్సరముల వయోపరిమితి కలిపి 40 సంవత్సరముల లోపు వుండాలి.

యస్.సి./యస్.టి. తరగతుల అభ్యర్థులకు 5 సంవత్సరముల గరిష్ట వయోపరిమితి కలదు. అనగా గరిష్టముగా 40 సంవత్సరముల లోపువుండాలి. మాజీ సైనికోద్యోగులకు వాస్తవ సర్వీసు మరియు మూడు సంవత్సరముల వరకు వయోపరిమితి సడలింపు వుండును. ఇండియన్ యునియన్ లో డిఫెన్సు సర్వీసులలో పనిచేసిన వారికి కూడా గరిష్టముగా 45 సంవత్సరములకు దాటకుండా వుంటే ఈ రాయితీ ఇవ్వబడును.

డి). గవర్నమెంట్ వారి ఉత్తర్వుల మేరకు, జిల్లా ఒక యూనిట్ గాపరిగణన లోకి తీసుకోని కండక్టరు ఖాళీలు భర్తీ చేయబడును.

4. దరఖాస్తుల అమ్మకము :

ఎ). నిర్ణీత దరఖాస్తు ఫారములు **08.07.2016** నుండి **25.07.2016** వరకు రీజియన్ లోని అన్ని డిపో మేనేజర్ల కార్యాలయములలో పనిదినముల యందు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 05.00 గంటల వరకు అమ్మబడును.

బి). అభ్యర్థులందరు నిర్ణీత కౌంటరు వద్ద దరఖాస్తు ఫారములను రూ. 100/- చెల్లించి కొనుగోలు చేయవలెను.

సి). బయటి ఏజెన్సీలచే విక్రయించబడు దరఖాస్తులు లేదా దరఖాస్తుల జిరాక్స్ కాపీలు అంగీకరింపబడవు.

5. ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలచే స్పాన్సరు చెయబడు అభ్యర్థుల దరఖాస్తులు :

1. ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిల వద్ద తమ పేర్లను నమోదు చేసుకొని డ్రైవర్ మరియు కండక్టరు ఉద్యోగుల కొరకు స్పాన్సర్ చేయబడిన జిల్లా అభ్యర్థులు.
2. జిల్లా సైనిక సంక్షేమ బోర్డు చే స్పాన్సర్ చేయబడిన యస్.సి./యస్.టి. అభ్యర్థులు కూడా నిర్ణీత కౌంటర్ల నుండి రూ. 100/- చెల్లింపు పై దరఖాస్తు ఫారములను కొనుగోలు చేసుకొని అవసరమైన ఎంక్లోజర్లతో పాటు నిర్ణీత సమయంలో దరఖాస్తులు దాఖలు చేయాలి. దరఖాస్తు దాఖలుకు సంబంధించి తదుపరి సమాచారము ఈ అభ్యర్థులకు ఇవ్వబడదు. ఒక అభ్యర్థి ఒక ఉద్యోగమునకు ఒక దరఖాస్తు కన్నా ఎక్కువ

దరఖాస్తులు దాఖలు చేయరాదు.

6. పూర్తి చేసిన దరఖాస్తు ఫారములను దాఖలు చేయునపుడు చెల్లించవలసిన ప్రాసెసింగ్ ఫీజు కొరకు యస్.సి., యస్.టి., ఎక్స్-సర్వీస్ మెన్ అభ్యర్థుల విషయంలో మినహాయించబడినది.

7. ఫిజికల్లీ చాలెంజ్డ్ పర్సన్స్ : ఫిజికల్లీ చాలెంజ్డ్ పర్సన్స్ డ్రైవర్ మరియు కండక్టరు ఉద్యోగములకు దరఖాస్తు చేసుకొనడానికి అర్హులుకారు. (తరువాయి పేజి నెం. 3 నందు.)



8. ఎంపిక పద్ధతి :

ఎ). **డ్రైవర్ ఉద్యోగమునకు :** డ్రైవింగ్ లైసెన్సు సినియారిటి ఆధారముగా 1 : 2 నిష్పత్తిలో అభ్యర్థులను శారీరక పరీక్షకు పిలువబడుదురు. ఎప్పటికప్పుడు జారీ చేయబడు సర్క్యులర్ ఆదేశముల ప్రకారము డ్రైవింగ్ పరీక్షనందు ఉత్తీర్ణులైన వారిని ఎంపిక చేయబడును.

బి). **కండక్టరు ఉద్యోగమునకు :** శారీరక పరీక్ష కోసం, యస్.యస్.సి. లేక తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై అత్యధిక మార్కులు పొందివుండవలెను. ప్రస్తుతము యస్.యస్.సి.లో గ్రేడింగ్ సిస్టము ఉత్తీర్ణత ప్రకారము అభ్యర్థుల ఎన్నిక కొరకు ప్రతి సబ్జెక్టులో పొందిన గ్రేడ్ పాయింట్లను (రెండవ లాంగ్వేజి మినహాయించి) కూడబడును. వచ్చిన మొత్తమును సంఖ్య 5 తో భాగించి గ్రేడ్ పాయింట్ సరాసరి 5 సబ్జెక్టులకు ఫలితము లెక్క వేయబడును. శాతములో గుణించుటకు వచ్చిన ఫలితమును సంఖ్య 10 ద్వారా హెచ్చింప బడును. ఇలా వచ్చిన శాతమును అభ్యర్థి యస్.యస్.సి. గ్రేడింగ్ పద్ధతిలో వచ్చిన శాతముగా గుర్తించి ఎన్నిక కొరకు పరిగణించబడును. 21 సంవత్సరముల వయస్సు పూర్తి చేసిన తేది నుండి యస్.యస్.సి. పరీక్ష ఉత్తీర్ణత తేది నుండి

(ఏది తరువాత అయితే అది) 30 సంవత్సరముల వయస్సు వరకు ప్రతి సంవత్సరము నకు 1 మార్కు వంతున మరియు ఆ తరువాత 31 సంవత్సరములు పూర్తి చేసిన తేది నుండి 34 సంవత్సరములవరకు 2 మార్కులు పొందిన అభ్యర్థులందరి విషయంలో అనగా యస్.సి./యస్టి విషయంలో గరిష్టముగా 17 మార్కులకు లోబడి అభ్యర్థులను పిలువడము ద్వారా ఎంపిక జరుగును. 35 సంవత్సరములు పూర్తి చేసిన అభ్యర్థులకు వెయిటేజి మార్కులు ఇవ్వబడవు. అత్యధిక మార్కులు పొందే అభ్యర్థులు (మొత్తం ఖాళీలకు పురుషులు 1 : 2 మరియు స్త్రీలు 1 : 5 నిష్పత్తిలో) సర్టిఫికేట్ల పరిశీలన మరియు శారీరక పరీక్ష కొరకు పిలువ బడుదురు.

9. జనరల్ :

ఎ). ఎంపిక కోసం కండక్టరు సర్టిఫికేట్ కలిగి ఉండడము అర్హత కాదు. ఎంపిక కాబడిన అభ్యర్థులు

నియమాకమునకు ముందు ఆర్.టి.ఎ. వారిచే జారీ చెయబడిన కండక్టరు సర్టిఫికేట్ ను తప్పనిసరిగా కలిగివుండాలి.

బి). (i). ఎంపిక కాబడిన అభ్యర్థులు తప్పనిసరిగా అన్ని నియమ నిబంధనలు అంగీకరించి నియామకము సమయంలో సంబంధిత డిపో మేనేజరు వద్ద రూ. 100/- నాన్-జుడిషియల్ స్టాంప్

పేపర్ మీద ఒప్పందము కుదుర్చుకోవాలి.

(ii). అన్ని విధములుగా ఉత్తీర్ణులైన డ్రైవర్ అభ్యర్థులు కేటాయించబడిన డిపోల యందు సెక్యూరిటి డిపాజిట్ రూ. 1000/- చెల్లించవలెను. (తరువాయి పేజి నెం. 4 నందు.)



(iii). అన్ని విధములుగా ఉత్తీర్ణులైన కండక్టరు అభ్యర్థులు కేటాయించబడిన డిపోల యందు సెక్యూరిటి డిపాజిట్ రూ. 2500/- చెల్లించవలెను.

సి). ఎంపిక కాబడిన అభ్యర్థులు ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.వారిచే నిర్ణయించబడిన ప్రమాణాల ప్రకారము మెడికల్ ఫిట్ నెస్ కు లోబడి వుండాలి.

డి). ఎంపిక కాబడిన అభ్యర్థులకు ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. పద్ధతి ప్రకారము శిక్షణ ఇవ్వబడును. వారు శిక్షణకు హాజరగుటకు అయ్యే ఖర్చును అభ్యర్థులే భరించవలెను.

ఇ). ఎంపిక కాబడిన అభ్యర్థులు ఇదే రీజియన్ నందు నియమించబడుదురు. అవసరము అయిన సందర్భంలో తాత్కాలికముగా ఇతర రీజియన్లలో కూడా పనిచేయుటకు సిద్ధపడి ఉండవలెను.

10. దరఖాస్తుల దాఖలు : పూర్తి చేయబడిన దరఖాస్తులను కొనుగోలు చేసిన డిపో మేనేజరు కార్యాలయములలో దాఖలు చేయాలి. దరఖాస్తు రిజిస్ట్రేషన్ కోసం తగిన ఫీజును నగదుగా డిపో మేనేజరు కార్యాలయములో చెల్లించాలి. డిమాండు డ్రాఫ్టులు/బ్యాంకు పే ఆర్డర్లు మరియు చెక్కులు అంగీకరింపబడవు.

11. దరఖాస్తుల సమర్పణకు ఆఖరు తేది : దరఖాస్తు ఫారముల దాఖలుకు చివరి తేది **25.07.2016** సాయంత్రం 5.00 గంటల వరకు కలదు.

12. ఏ కారణము చూపకుండా ఏ దశలో నైనా/ ఏ సమయంలో నైనా రిక్రూట్ మెంట్ ప్రక్రియను నిలుపుదల చేయుటకు/రద్దు చేయుటకు సంస్థకు పూర్తి అధికారము కలదు.

13. దరఖాస్తు ఫారమునకు జత చేయవలసిన ప్రతులు : ప్రతి దరఖాస్తు ఫారముతో పాటు తప్పనిసరిగా ఈ క్రింద తెలిపిన డాక్యుమెంట్ల ప్రతులను జతపరచవలెను.

ఎ). డ్రైవర్ ఉద్యోగమునకు : 1. పుట్టిన తేది సర్టిఫికేట్ (ట్రాన్స్ ఫర్ సర్టిఫికేట్/యస్.యస్.సి.)

2. విద్యార్హతలు

3. డ్రైవింగ్ లైసెన్సు జిరాక్స్ ప్రతి ధృవీకరణతో

4. డ్రైవింగ్ లైసెన్సు జారీ అయిన తేది నుండి రెన్యువల్స్ మరియు హెవీ అయిన తేది తెలుపు వివరములతో సంబంధిత ఆర్.టి.ఓ. కార్యాలయము నుండి జారీ చేయబడిన సర్టిఫికేట్ జిరాక్స్ కాపి (అట్ స్ట్రక్టు కాపి)

5. యస్.సి./యస్.టి. తరగతులకు చెందిన అభ్యర్థుల విషయంలో కమ్యూనిటి సర్టిఫికేట్

6. యస్.సి./యస్.టి. అభ్యర్థుల దరఖాస్తు ఫీజు రూ. 100/- చెల్లించినట్లుగా ఇవ్వబడిన మనీ రశీదు. (తరువాయి పేజి నెం. 5 నందు.)

పేజి నెం. 5

7. మాజీ సైనికోద్యోగుల విషయంలో వారు సర్వీసు నుండి డిశ్చార్జ్ అయిన సర్టిఫికేట్

8. ఇటివల తీయించుకున్న రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు

9. రెసిడెన్స్ సర్టిఫికేట్ ( 7 సంవత్సరములకు తగ్గకుండా ఉండవలెను). డ్రైవర్ ఉద్యోగమునకు దరఖాస్తు చేయువారు కర్నూలు జిల్లాలో గడిచిన ఏడు సంవత్సరములకు తగ్గకుండా నివాసము ఉన్నట్లుగా సంబంధిత రెవెన్యూ అధారిటి వారి నుండి పొందిన రెసిడెన్స్ సర్టిఫికేట్ ను తప్పనిసరిగా జత పరచవలెను.

10. పోస్టల్ స్టాంపులు కలిగిన 20’ x 10’ సెం.మీ. సైజు కల స్వంత చిరునామా గల రెండు కవర్లు.

బి). కండక్టరు ఉద్యోగమునకు : 1. పుట్టిన తేది సర్టిఫికేట్ (ట్రాన్స్ ఫర్ సర్టిఫికేట్/యస్.యస్.సి.)

2. యస్.యస్.సి.

3. యస్.సి./యస్.టి. తరగతులకు చెందిన అభ్యర్థుల విషయంలో కమ్యూనిటి సర్టిఫికేట్

4. కమ్యూనిటి సర్టిఫికేట్ సంబంధిత రెవెన్యూ అధారిటి వారి నుండి గడిచిన 6 నెలల లోపు పొందినది అయివుండాలి. మాజీ సైనికోద్యోగుల విషయంలో డిశ్చార్జ్ అయిన సర్టిఫికేట్

5. కండక్టరు ఉద్యోగము కొరకు దరఖాస్తు చేయువారు కర్నూలు జిల్లాలో యస్.యస్.సి. లేక తత్సమాన మైన పరీక్ష పాసయిన తేదికి, నాలుగు సంవత్సరములకు ముందు నివాసము ఉన్నట్లుగా సంబంధిత రెవెన్యూ అధారిటి వారి నుండి పొందిన రెసిడెన్స్ సర్టిఫికేట్ ను తప్పనిసరిగా జత పరచవలెను.

6. పోస్టల్ స్టాంపులు కలిగిన 20' x 10' సెం.మీ. సైజు కల స్వంత చిరునామా గల రెండు కవర్లు.

7. ఇటీవల తీయించుకున్న రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు

**రీజినల్ మేనేజరు**

**కర్నూలు**